రైతులకు కొత్త రుణాలు అందజేయాలి

- గడువులోగా నిర్ధేశిత టార్గెట్లను పూర్తి చేయాలి
- టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

మాట్లాడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని

హనుమకొండ, నవంబర్ 12: రుణమాఫీ పొందిన రైతులకు మళ్లీ వెంటనే కొత్త పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఆదేశించారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని వరంగల్ జిల్లా సహకార కేంద్ర ప్రధాన కార్యాలయంలో డీసీసీ బ్యాంకు మేనేజర్లతో లోన్ రికవరీ, పాలసీ మార్గ దర్శకాలు, డిపాజిట్స్‌పై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత గల రైతులకు ప్రభుత్వ అనుమతితో సరైన ఆధార్ కాపీలను సమర్పించి లబ్ధి చేకూర్చాలన్నారు. నిర్దేశించిన టార్గెట్లను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం రికవరీ చేసి ప్రతి బ్రాంచి 5శాతం లోపు ఎన్‌పీఏ ఉండేలా చూడాలన్నారు. రబీ పంట రుణాలను విడుదల చేయాలని, పీఏసీఎస్‌ల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా రైతులకు అవసరమైన ఏర్పాట్లు చేసేలా చూడాలని ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చిన రుణాలను కూడా లీగల్‌గా రికవరీ చేసి వాటిని పటిష్టం చేయాలని సూచించారు. అనంతరం డీసీసీబీ నుంచి రూ.5లక్షల రుణం పొంది మృతిచెందిన ఒంటిమామిడిపల్లికి చెందిన రైతు మజ్జిగ వెంకటనారాయణ కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కును చైర్మన్ అందించారు. సమావేశంలో సీఈవో వజీర్ సుల్తాన్, జీఎం ఉషా, డీజీఎం అశోక్, ఏజీఎంలు మధు, గొట్టం స్రవంతి, కృష్ణ మోహన్, గంప స్రవంతి, బోడ రాజు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో దొంగల బీభత్సం

నాలుగు ఇండ్లలో చోరీ

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్సై పరమేశ్వర్

ఆత్మకూరు, నవంబర్ 12: మండలంలోని ఆత్మకూరు, కటాక్షపురం గ్రామాల్లో సోమవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని జాతీయ రహదారికి అనుకొని ఉన్న సబ్బిడి కర్ణాకర్‌రెడ్డి ఇంట్లో రూ. 30వేల నగదు, కటాక్షపురంలో రఘుపాల రాజేశ్వర్‌రావు, నానబోయిన మల్లయ్య, నానబోయిన రాజయ్య ఇంటి తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు అపహరించుకొని పోయారు. మంగళవారం ఎస్సై పరమేశ్వర్ పోలీస్ సిబ్బందితో చోరీకి గురైన ఇండ్లను పరిశీలించారు. సీసీ కెమెరా ల ద్వారా నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

79 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

పీడీఎస్ బియ్యం పట్టుకున్న పోలీసులు

కమలాపూర్, నవంబర్ 12: మండలంలోని కమలాపూర్, పంగిడిపల్లి, ఉప్పల్ గ్రామాల్లో వరంగల్ టాస్క్ ఫోర్స్, కమలాపూర్ పోలీసులు 79 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై వీరభద్రరావు మంగళవారం తెలిపారు. పంగిడిపల్లి గ్రామానికి చెందిన ఆశల శ్రీకాంత్ 42క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. వాటి విలువ రూ.1,63,800 ఉంటాయన్నారు. అలాగే కమలాపూర్ శివారులోని సాంబశివ రైస్‌మిల్లులో అక్ర మంగా నిల్వ చేసిన 27 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన బియ్యం విలువ రూ.1,05,300 ఉంటుందన్నారు. ఉప్పల్ గ్రామానికి చెందిన పుల్లబాబు పది క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పంగిడిపల్లిలోని బంధువుల ఇంట్లో నిల్వ ఉంచగా పట్టుకున్నా రు. వాటి విలువ రూ. 39వేలు ఉంటుందన్నారు. రేషన్ బియ్యం తరలించిన ఆశల శ్రీకాంత్, రైస్‌మిల్ వ్యాపారి బెజ్జంకి శ్రీనివాస్, పుల్ల బాబుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

భగత్‌సింగ్ నగర్‌లో కార్డన్ సెర్చ్

మాట్లాడుతున్న డీసీపీ షేక్ సలీమా

నయీంనగర్, నవంబర్ 12: కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని భగత్‌సింగ్ నగర్‌లో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా హెల్మెట్ వినియోగం, సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఎటు వంటి పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలు, 2వేలు విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకు న్నారు. ఏసీపీ దేవేందర్, సీఐలు రవికుమార్, సతీశ్, ఎస్సైలు, 200 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న తిరుపతిరెడ్డి, టీచర్ల బృందం

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన

ఐనవోలు, నవంబర్ 12: జాతీయ స్థాయి క్రీఁల్లో ప్రతిభ కనబరిచిన ఏకశిల విద్యార్థులను ఆ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి మంగళవారం అభినందించారు. నెట్ బాల్ క్రీడలో జాతీయ స్థాయిలో ఎంపికైన 9వ తరగతికి చెందిన జీ నాగరాజును, రాష్ట్రస్థాయి క్రీడల్లో విజేతలను ప్రిన్సిపాల్ ఎండీ బాబాతో కలిసి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవికిరణ్, టీచర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- గురుకులాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- కలెక్టర్ ప్రావీణ్య వెల్లడి

గురుకుల పాఠశాలలో సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ ప్రావీణ్య

దామెర, నవంబర్ 12: గురుకులాల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం దామెర క్రాస్‌రోడ్డులోని గిరిజన సంక్షేమ బాలుర ప్రభుత్వ గురుకుల పాఠశాల(బాలసముద్రం)ను కలెక్టర్ సందర్శించారు. పాఠశాల గదులు, భోజనం, కూరగాయలు, నిత్యావసర సరుకులను పరిశీలించారు. అంతకుముందు తాగునీరు, నీటి సరఫరాను ఐటీడీఏ పీవో ప్రేమకళ, ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తక్కళ్లపహాడ్‌లో కుటుంబ సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు వసతిగృహాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నదని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి నీటి నమూనాలను పరీక్షలకు పంపినట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా రూ.8లక్షల వ్యయంతో 50వేల లీటర్ల సామర్థ్యం గల రెండు సంప్‌లు, రూ.35లక్షల వ్యయంతో దామెర నుంచి హాస్టల్ వరకు మిషన్ భగీరథ కింద పైపులైన్ వేయాలని, పాఠశాలలో చేపట్టే నిర్మాణాలను వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్డీవో నారాయణ, ఐటీడీఏ పీవో ప్రేమకళ, ఏసీఎంవో శ్రీరాములు, తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ మంజూల పాల్గొన్నారు.

ధాన్యాన్ని వెంటనే కాంటా వేయాలి

హనుమకొండ: కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటవెంటనే కాంటా వేసి మిల్లులకు తరలించాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రైస్‌మిల్లర్లు, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, ఐకేపీ, పౌరసరఫరాలు, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులతో ధాన్యం కొనుగోలు, చెల్లింపుపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు వెంటనే అన్‌లోడ్ చేసి రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో త్వరితగతిన అప్‌లోడ్ చేసి సంబంధిత ట్రక్‌షీట్‌ను కొనుగోలు కేంద్రాలకు పంపాలన్నారు. నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ఏఈవోలు టోకెన్లు అందజేయాలని ఆదేశించారు. 2023-24 సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను వారం రోజుల్లో క్లియర్ చేయాలని మిల్లర్లను ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డి, డీఆర్డీవో నాగపద్మజ, డీసీఎస్‌వో కొమురయ్య, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రవీందర్‌సింగ్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఉప్పునూతుల మహేందర్, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, అధికారులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీ'ల్లో పనులు పూర్తి చేయాలి

హనుమకొండ: జిల్లాలోని అంగన్‌వాడీ భవనాల్లో పెయింటింగ్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్ల ఏర్పాట్లను ఈ నెలాఖరులోగా పూర్తిచేయాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనుల పురోగతిపై ఆమె సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలన్నారు. పూర్తయిన వాటికి సంబంధించిన బిల్లులను డీడబ్ల్యూవోకి సమర్పిస్తే వెంటనే పేమెంట్ చేస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డీడబ్ల్యూవో జయంతి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, టీజీడబ్ల్యూఐడీసీ డీఈ నరేందర్ రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దయాకర్

ఐనవోలు, నవంబర్ 12: పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఒంటిమామిడిపల్లి మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్ నియమితులయ్యా రు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వల్లకాటి రాజ్ కుమార్ దయాకర్‌కు సోమవారం నియాక మం పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్, రాష్ట్ర సభ్యులు, జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పాలకవర్గం, జిల్లాల అధ్యక్షులు, మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు ఐనవోలు మల్లికార్జునస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రాష్ట్రస్థాయి షాట్‌పుట్ పోటీలకు సమన్వితత

సమన్వితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శోభారాణి

హసన్‌పర్తి, నవంబర్ 12: మండలంలోని ఎల్లాపూర్ ఎంజేపీ పాఠశాల(తిమ్మాపూర్) విద్యార్థిని సమన్విత రాష్ట్ర స్థాయి షాట్‌పుట్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. హనుమకొండలోని జేఎన్ స్టేడియంలో జిల్లా స్థాయి షాట్‌పుట్ పోటీల్లో ప్రతిభ కనబరిచి ఖమ్మంలో రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడనున్నట్లు పేర్కొన్నారు. సమన్వితను ప్రిన్సిపాల్‌తోపాటు ఏటీపీ పద్మ, పీఈటీ సుభద్ర, అధ్యాపకులు అభినందించారు.

నేడు దిశ కమిటీ సమావేశం

హనుమకొండ, నవంబర్ 12: జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ (దిశ) సమావేశం బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జరగనుందని కలెక్టర్ పీ ప్రావీణ్య ఒక ప్రక టనలో తెలిపారు. ఉదయం 11.30గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్ వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల ప్రగతి నివేదికలను సమీక్షిస్తారని పేర్కొన్నారు. ఈ సమావే శంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

శరణ్య(ఫైల్)

ఎల్కతుర్తి, నవంబర్ 12: మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యారిని గడ్డం శరణ్య(15) చదువు రావడం లేదని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజుకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... శరణ్య హనుమకొండలోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. రెండు వారాల క్రితం దీపావళి సెలవు ల కోసం ఇంటికి వచ్చింది. సెలవుల తర్వాత కళాశాలకు వెళ్లమంటే తనకు చదువు రావడం లే దని, కళాశాలకు వెళ్లనని తల్లిదండ్రులకు చెప్పింది. కళాశాలకు వెళ్లాలని తల్లిదండ్రులు చెప్పగా మనస్తాపం చెందిన శరణ్య ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కుంది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆలయంలో కోటి దీపోత్సవం

న్యూశాయంపేట, నవంబర్ 12: నగరంలోని 31వ డివిజన్ న్యూశాయంపేట శ్రీ త్రివేదాద్రి సంతోష లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని కోటి దీపోత్సవం నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, గుడి చైర్మన్ గ్రంధి సత్యవతి, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్‌రావు, కృష్ణ, వేణు, యాదగిరి, బాబు రావు పాల్గొన్నారు.

బాలలపై ఆన్‌లైన్ లైంగిక దోపిడీ నిర్మూలిద్దాం

సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్ కుమార్

మాట్లాడుతున్న సైబర్‌క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్

హనుమకొండ, నవంబర్ 12: బాలలపై ఆన్‌లైన్ ద్వారా జరుగుతున్న లైంగిక దోపిడీ (సెక్సువల్ ఎక్స్‌ప్లాటేషన్) నిర్మూలనకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా పనిచేద్దామని సైబర్‌క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం సుబేదారిలోని అసుంత భవన్‌లో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి స్వచ్ఛంద సంస్థలు, లైన్ డిపార్ట్‌మెంట్స్ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో రోజురోజుకూ బాలలు, మహిళలపై ఆన్‌లైన్ లైంగిక దోపిడీ పెచ్చుమీరుతున్న క్రమంలో నిర్మూలనకు కృషి చేయాలన్నారు. జిల్లా సంక్షేమాధికారి జయంతి మాట్లాడుతూ అందరం కలిసి సమాజ మార్పునకు కృషి చేద్దామన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మాట్లాడుతూ మహిళల ఆర్థిక చైతన్యం, బాలలపై లైంగిక దోపిడీపై తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, మహబూబాబాద్ చైర్‌పర్సన్ నాగవాణి, మాజీ చైర్మన్లు మండల పరశు రాములు, అనితారెడ్డి, డీసీపీవో ప్రవీణ్, రాజు, సంస్థ ప్రాజెక్టు మేనేజర్ ఎర్ర శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ చేయాలి

జిల్లా ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి

ఊరుగొండలో సర్వేను పరిశీలిస్తున్న జిల్లా ప్రణాళిక అధికారి సత్యనారాయణరెడ్డి

దామెర, నవంబర్ 12: మండలంలోని ఊరుగొండలో ఇంటింటి సర్వేను జిల్లా ప్రణాళిక అధికారి బీ సత్యనారాయణ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఇంటింటి సర్వేలో ప్రభుత్వం సూచించిన వివరాలను ఎన్యుమరేటర్‌లు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంటికి స్టిక్కరింగ్ చేయాలని, కుటుంబంలో ఉండేవారి పూర్తి వివరాలను నమోదు చేసి అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏఎస్ వో భారతి, సూపర్‌వైజర్ ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి రామ్మూర్తి పాల్గొన్నారు.

దూరవిద్య పరీక్షల్లో ఇద్దరు డిబార్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 12: కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య పీజీ పరీక్షల్లో ఇద్దరు డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎస్. నరసింహాచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఏ నరేందర్ తెలిపారు. వరంగల్ లాల్ బహదూర్ కాలేజీ పరీక్ష కేంద్రంలో వీరిని పట్టుకుని డిబార్ చేశామని, నిబంధనల ప్రకారం వీరిపై చర్యలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

26 నుంచి కేయూ డిగ్రీ పరీక్షలు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 12: కాకతీయ విశ్వవిద్యాలయ డిగ్రీ మొదటి, మూడో, ఐదో సెమిస్టర్ పరీక్ష టైంటేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎస్ నరసింహాచారి, అదన పు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఎం తిరుమలదేవి విడుదల చేశారు. ఈ నెల 26 వ తేదీన పరీక్షలు ప్రారంభమవుతాయని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చని వారు పేర్కొన్నారు.

కేయూకు 60 కంప్యూటర్లు అందజేత

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 12: కాకతీయ యూనివర్సిటీ మాజీ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ కృషితో వరంగల్‌వాసి, కేయూ పూర్వవిద్యార్థి, ప్రవాస భారతీయుడు పులి రవి సహకారంతో హైదరాబాద్ ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ 300 కంప్యూటర్‌ల ప్రతిపాదనల మేరకు కంపెనీ మొదటివిడతగా 60 సిస్టంలు వచ్చాయని రిజిస్ట్రార్ పీ మల్లారెడ్డి తెలిపారు. ఈ కంప్యూ టర్లను విశ్వవిద్యాలయంలోని కొన్ని కాలేజీలు, విభాగాలు, ఆఫీస్‌లకు మొదటి విడుతగా అందించినట్లు పేర్కొన్నారు.

డీలక్స్ మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేత

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 12: హనుమకొండ నుంచి హైదరాబాద్‌కు డీలక్స్ బస్సుల్లో వెళ్లే మహిళా ప్రయాణికులకు హనుమకొండ బస్టాండ్ ప్రాంగణంలో మంగళవారం డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవరావు చేతులమీదుగా లక్కీ డ్రా విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ మహిళలు డీలక్స్ బస్సులలో ప్రయాణంచేసి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకొని లక్కీ డ్రాలో బహుమతులను గెల్చుకోవాలన్నారు. బహుమతులు గెల్చుకున్నవారిలో ఎం రమ, చేతి లలిత, ఎం పద్మ ఉన్నారు. హనుమకొండ డిపో మేనేజర్ బీ ధరమ్‌సింగ్, వరంగల్-2 డీఎం జ్యోత్స్న, అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) నాజియా సుల్తానా, మహమ్మద్‌గౌస్, మొహియుద్దీన్, మహమ్మద్ అలీ, కేవీ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రతాప్‌రెడ్డి

కేయూలో జాతీయ సింపోజియం పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 12: కాకతీయ విశ్వవిద్యాలయ పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 27వ తేదీన జరిగే జాతీయ సింపోజియం పోస్టర్లను వైస్ చాన్స్‌లర్ ఆచార్య కే ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ పీ మల్లారెడ్డి, దూరవిద్య సంచాలకులు వీ రామచంద్రం, విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షుడు కృష్ణయ్య, ఫ్యాకల్టీ మెంబర్స్ లక్ష్మీనారాయ ణ, సత్యనారాయణ, నాగరాజు, సంజీవ్, విజయ్‌కుమార్, సోమలింగం, స్కాలర్స్ నరేశ్, సురేశ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కలెక్టర్‌పై దాడిని ఖండిస్తూ నిరసన

నల్లబ్యాడ్జీలు ధరించి అధికారులు, రెవెన్యూ సిబ్బంది నిరసన

హనుమకొండ కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న ఆకుల రాజేందర్

హనుమకొండ/వేలేరు/హసన్‌పర్తి/ఐనవోలు, నవంబర్ 12: విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిపై జరిగిన దాడిని హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. అదేవిధంగా వేలేరు, హసన్‌పర్తి తహసీల్దార్ కార్యాలయాల వద్ద రెవెన్యూ సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షుడు ఆకవరపు శ్రీనివాస్‌కుమార్, టీజీవోస్ బాధ్యుడు మురళీధర్‌రెడ్డి, ట్రెస్సా బాధ్యులు భాస్కర్ మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనప్పటికీ చట్టపరిధిలో శిక్ష విధించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డీఆర్వో వైవీ గణేశ్, కలెక్టరేట్ ఏవో గౌరీశంకర్, టీఎన్‌జీఓస్ కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్‌సుందర్, రామునాయక్, సారంగపాణి, మోయిజ్, లక్ష్మీప్రసాద్, గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు మురళీధర్ రెడ్డి, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, అన్వర్, శ్రీనివాస్‌రెడ్డి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నేతలు దాస్యనాయక్, రాజు, పెన్షనర్ల సంఘం నేతలు శంకర్, నారాయణచారి, ఉద్యోగ సంఘాల నేతలు రాజీవ్, అనూప్, ప్రణయ్, శ్రీనివాస్, యమున, పావని,శ్రీలత, రాజమణి, రజిత, నాగరాణి, స్వాతి, వేలేరు తహసీల్దార్ హెచ్ కోమి, డీటీలు వేణుగోపాల్, ఎండీ రహీం, ఆర్ఐ సురేందర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ఆటో అడ్డాలో ట్రాఫిక్ పోలీసులు, ఆటో నాయకులు

కాజీపేట, నవంబర్ 12 : ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కాజీపేట ట్రాఫిక్ సీఐ నాగబాబు అన్నారు. కాజీపేట చౌరస్తాలో ఆటో డ్రైవర్ల అభ్యర్థన మేరకు స్థానిక ట్రాఫిక్ పోలీసులు మడికొండ, ధర్మసాగర్, రాంపూర్ గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం ఆటో పాయింట్ అడ్డాను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మార్కింగ్ చేసిన విధంగా ఆటోలను నిలిపాలన్నారు. రూల్స్ పాటించని వారిపై చట్టపరంగా చర్యలు, జరిమానాలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ ఎస్సై, సిబ్బందితో పాటుగా తాడు రాష్ట్ర నాయకుడు గోపన బోయిన రాజు, ఆటో యూనియన్ నాయకులు బరిగెల కృష్ణమూర్తి, వస్కుల రాజ్, జిట్ట సదానందం, సలీం, కిరణ్ పాల్గొన్నారు.

కులగణన సర్వే పకడ్బందీగా చేయాలి

ఆత్మకూరు, నవంబర్12: కులగణన సర్వే పకడ్బందీగా చేయాలని ఎన్యుమరేటర్లకు జిల్లా ప్రణాళికాధికారి సత్యనారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం మండలంలోని నీరుకుళ్ల గ్రా మంలో సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రతి కుటుంబంలోని ప్రతి సభ్యుడి వివరాలను విధిగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, సూపర్‌వైజర్ వసంతరాం, పంచాయతీ కార్యదర్శి జితేందర్ పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న సీఐ పులి రమేశ్

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ఎల్కతుర్తి, నవం